క్లుప్తంగా

పశువులకు బీమా సదుపాయం

పలాస: పాడి పశువులకు పెంపకం దారులు తక్షణమే బీమా సదుపాయం పొందడానికి దరఖాస్తులు చేసుకోవాలని పలాస పశువైద్యాధికారి మధు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆవు లేదా గేదెలకు రూ.30 వేలు బీమా కోసం మూడేళ్లకు గాను రూ.384, గొర్రె లేదా మేకలకు రూ.6 వేలు బీమా కోసం ఒక ఏడాదికి రూ.36 ప్రీమియంగా చెల్లించాలన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

ఇచ్ఛాపురం రూరల్: కొళిగాం ఉన్నత పాఠశాలకు చెందిన ఒడియా ఉపాధ్యాయిని అమిత్ బెహరా పదో తరగతి చదువుతున్న 68 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రిని బుధవారం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసుదేవరావు మాట్లాడుతూ.. పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ఉపాధ్యాయులు ముందుకు రావడం సంతోషదాయకంగా ఉందన్నారు.

క్రమశిక్షణతోనే పురోభివృద్ధి



నాటికను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఇచ్ఛాపురం రూరల్: విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే క్రమశిక్షణను అలవర్చుకుంటే అనతి కాలంలో ఉన్నతావకాశాలను చేజిక్కుంచుకుంటారని వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి అన్నారు. డొంకూరు ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాభి నాయాలు ఆకట్టుకున్నాయి. ఎంఈవో కురమాన అప్పారావు, సర్పంచ్ బుడ్డ కల్యాణ్, హెచ్ ఎం సరోజిని పాల్గొన్నారు.

బోరుబావికి శంకుస్థాపన



బోరుబావికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ రామారావు, ఎంపీపీ పద్మ

కవిటి: బింగిపుట్టుగలో మంచినీటి కొరత లేకుండా ఉండేందుకు విద్యుత్ బోరుబావికి నిధులు మంజూరు చేసినట్టు ఎమ్మెల్సీ నర్తు రామారావు తెలిపారు. ఈమేరకు కవిటి ఎంపీపీ కడియాల పద్మతో కలిసి విద్యుత్ మోటారుతో నడిచే బోరుబావికి బుధవారం శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు వెచ్చించి ఈ పనులు చేపడుతున్నట్టు వెల్లడించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

నందిగాం: వేణుగోపాలపురం గ్రామానికి చెందిన మళ్ల కాంతమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైంది. దీనికి సంబంధించిన రూ.1.50 లక్షల చెక్కును కాంతమ్మకు ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ బుధవారం అందజేశారు. మండల జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం ఉన్నారు.

140 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ

ఇచ్ఛాపురం: బెల్లుపడ కాలనీ–2, 12,13 వార్డు సచివాలయాల పరిధిలోని 140 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలను మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి బుధవారం పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

మందస: పోటీతత్వాన్ని అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, కొత్తపల్లి సర్పంచ్ సేనాపతి దివ్య అన్నారు. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ బుధవారం జరిగింది. మొక్కల ప్రాధాన్యతను గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్ వివరించారు. కలం–గళం క్రియేషన్స్ నగిరి కరుణాకర్, బోకర దుర్యోధన ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. ఎంఈవోలు లక్ష్మణరావు, భాస్కరరావు, చెరుకు పల్లి సత్యం, హెచ్ఎంలు ఎస్.గణేశ్వరరావు, అనిల్‌సాల్మన్ ఉన్నారు.

నాయకులు ప్రచారం

కోటబొమ్మాళి: రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. నారాయణవలస పంచాయతీలో మేము సిద్ధం–మాబూత్ సిద్ధం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించి ఎన్నికల ప్రచారం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నూక సత్తిరాజు, సర్పంచ్ గొద్దు చిరంజీవి పాల్గొన్నారు.

నీటి పథకానికి భూమిపూజ

కంచిలి: జలంత్రకోట పంచాయతీ పరిధి జె.మాణిక్యపురం గ్రామంలో మండల పరిషత్ సాధారణ నిధులు రూ. 2.5 లక్షల నిర్మించనున్న మినీ రక్షిత మంచినీటి పథకం పనులకు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి బుధవారం భూమిపూజ చేశారు.

అక్కచెల్లెమ్మలకు ఆర్థిక భరోసా

● జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



ప్రసంగిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కంచిలి: అక్కచెల్లెమ్మలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక భరోసాను ఇచ్చారని జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ అన్నారు. మండల కేంద్రం కంచిలిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో 'వైఎస్సార్ చేయూత' సంబరాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత డ్వాక్రా అక్కచెల్లెమ్మల కోసం వైఎస్సార్ చేయూత పథకం ప్రవేశపెట్టి ఒక్కో సభ్యురాలుకి ఏటా రూ. 18,750 చొప్పున అందజేసినట్టు పేర్కొన్నారు. నాలుగు విడతల్లో ఒకొక్కరికీ రూ.75 వేలు చొప్పున లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం కింద గత ప్రభుత్వ హయాంలో వారి సంఘాల ద్వారా చేసిన అప్పు మొత్తాలను రుణమాఫీ చేపట్టడం జరిగిందన్నారు. ఈ విధంగా మహిళల ఆర్థికాభివృద్ధి కోసం శ్రమించిన నాయకుడు సీఎం జగన్ మాత్రమేనన్నారు. ఇక 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ చేయూత పథకం కింద నాలుగో విడతగా మండలంలోని 5,730 మంది లబ్ధిదారులకు రూ.10,74,37,500 జమ చేయడం జరిగిందన్నారు. నాలుగు విడతల్లో కలిపి మండలంలో 22,920 మంది లబ్ధిదారులకు 42,97,50,000 జమ చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు యారడి ఆనందరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పలికల ఎర్రమ్మ, కోశాధికారి కల్లా లక్ష్మి, కార్యదర్శి పొందల అరుణ, ఏపీఎం పి.ఉమారాణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన డ్వాక్రా మహిళలు



వైఎస్సార్ చేయూత నమూనా చెక్కును మహిళలకు అందజేస్తున్న పేరాడ తిలక్, ఎంపీపీ శ్రీరామమూర్తి

'చేయూత'తో మారుతున్న అక్కచెల్లమ్మల భవిత

● పెంటూరులో చేయూత సంబరాలు

నందిగాం: మహిళల సాధకారితే లక్ష్యంగా అక్కచెల్లమ్మల బతుకులు మారాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న వైఎస్సార్ చేయూత పథకంతో వేలాది మంది మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగిందని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. పెంటూరులో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్యక్షతన వైఎస్సార్ చేయూత నాలుగవ విడత నిధులు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ.. పాదయాత్రలో మహిళల కష్టాలు స్వయంగా విన్న జగనన్న వారి కష్టాలను పాగొట్టి, వారికి సమాజంలో గౌరవం కలిగించేలా వివిధ పథకాలు రూపొందించారని గుర్తు చేశారు.



సమావేశానికి హాజరైన మహిళలు

మండలంలో నాలుగ విడతల్లో 5,211 మందికి రూ.36 కోట్ల76 లక్షలు లబ్ధి చేకూరిందన్నారు. మహిళా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు తమిరె పాల్గుణరావు, జేసీఎస్ ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, వైస్ ఎంపీపీ రేగల లక్ష్మీకాంతం, కురమాన బాలక్రిష్ణ, యర్ర చక్రవర్తి, కింతల ధర్మారావు, అంబోడి విష్ణు, చిన్ని జోగారావు, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, అట్టాడ శ్రీనివాసరావు ఉన్నారు.

సీఎం జగన్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి



మాట్లాడుతున్న సాయిరాజ్

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్‌తో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించి అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఎం.జి.పురం పంచాయతీ పరిధి జన్నసాయి, పైడి గాం గ్రామాల్లో రూ. 67 లక్షల ఐటీడీఏ నిధులతో రెండు మల్టీపర్పస్ సెంటర్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే సుంకిడి పంచాయతీలో గ్రామ సచివాలయం భవనం, రైతుభరోసా కేంద్రాలను ప్రారంభించారు. బేసిరామచంద్రాపురంలో రూ. 49 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న ఇంటింటి మంచినీటి కుళాయి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సాయిరాజ్ మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాయన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో కోటి రూపాయల నిధులతో సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. ఎంపీపీ నిమ్మన దాస్ మాట్లాడుతూ.. సీఎం జగన్ పాలనలో పేద వర్గాలకు న్యాయం చేయడం జరిగిందన్నారు. మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్‌లు ఎస్.హరీష్‌కుమార్, పిన్నింటి ఈశ్వరరావు, బుద్ధార రోహిణి, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, పార్టీ నాయకులు మర్ల శంకరరావు, దుమ్ము డిల్లీరావు, వినోద్ చంద్ర పండా ఉన్నారు.

వ్యవసాయ రంగంతోనే అభివృద్ధి



ఆర్‌బీకేను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

కంచిలి: వ్యవసాయ రంగం అభివృద్ధి చెందినప్పుడే గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని నమ్మిన నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా విజయ అన్నారు. బూరగాం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్ర భవనాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె వ్యవసాయ రంగానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. రైతు ముంగిటకే వ్యవసాయ పథకాలు, మిగతా వ్యవహారాలు తేవాలనే ఉద్దేశ్యంతో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, ఏఎంసీ మాజీ అధ్యక్షురాలు మాస్టీల మంజు, మడ్డు వెంకటరావు, మద్దిలి భీమారావు, మడ్డు వెంకటేశ్వరరావు, మాస్టీల మన్మథరావు, పిల్లల లింగరాజు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రారంభం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రతి నాయకుడు, కార్యకర్త కార్యాలయంలో అందుబాటులో ఉంటూ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్తిరాజు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బొడ్డు వెంకటరమణ, సర్పంచ్‌లు కె.సంజీవరావు, బి.ఎల్లయ్య, నేతింటి అప్పలస్వామి, సుంకరి జనార్దన, కోత చిన్నారావు, బమ్మిడి గణపతి, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు అప్పన్న, బొడ్డు చెంచులు, వాన అసిరినాయుడు పాల్గొన్నారు.

యాదవ సామాజిక భవనానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న చిన్నారావు యాదవ్

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘ భవనం, శ్రీకృష్ణ మందిరం నిర్మాణానికి జిల్లా గొర్రెల, మేకల పెంపకదారుల సహకార సమాఖ్య చైర్మన్ రాపాక చిన్నారావు యాదవ్ బుధవారం శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీ ఎర్ర చెరువు సమీపంలో భవనాలను నిర్మించనున్నారు. యాదవ్ సంఘ కార్యకలాపాల నిర్వహణ కోసం భవన నిర్మాణానికి స్థలం ఇవ్వాలని గత ప్రభుత్వంలోని నాయకులను కోరినప్పటికీ ఫలితం లేదన్నారు. ఈ పరిస్థితిలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును యాదవ సంఘ పెద్దలు కోరిన వెంటనే యాదవ సంఘం భవన నిర్మాణానికి మార్గం సుగమం అయ్యిందని చెప్పారు. గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సంఘం కార్పొరేషన్ చైర్మన్ రాపాక చిన్నారావు రూ.లక్ష, బద్రి సీతమ్మ రూ.30 వేలు, దిలిప్‌కుమార్ రూ.30 వేలు విరాళంగా ప్రకటించారు. అఖిల భారత యాదవ మహాసభ పలాస నియోజకవర్గ కార్యదర్శి నర్తు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు అయితీ ఈశ్వరరావు, ధర్మాన వెంకటరమణ, బద్రి సీతమ్మ, జీడి కార్మికుల సంఘం కార్యదర్శి బొమ్మాళి తాతయ్య, బద్రి గోపాల్, మన్యాల శ్రీనివాసరావు, సప్ప మన్మథ, కాళ్ల తిరుమల, డొక్కరి దిలీప్‌కుమార్, సప్ప సింహాచలం పాల్గొన్నారు.

'ప్రజా సేవకే రాజకీయాలు'



వసంతరెడ్డి

సంతబొమ్మాళి: రాజకీయాలు ప్రజాసేవ చేయడానికి తప్పితే తేల్చుకోవడానికి, కొట్లాటలకు కాదని స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి అన్నారు. సంతబొమ్మాళిల్లో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారని తాను అన్నాను తప్పితే రిగ్గింగ్ చేయిస్తానని ఎక్కడ అనలేదని స్పష్టం చేశారు. అలా అని ఉంటే ఆడియోలు, వీడియోలు చూపించాలని సవాల్ విసిరారు. మాటలను వక్రీకరించకుండా ప్రజలకు ఉపయోగపడే రాజకీయాలు చేయాలని హితవు పలికారు. తానుఏమిటో ప్రజలందరికీ తెలుసని, మొదటి సారి ఎన్నికలకు దిగిన తనను జెడ్పీటీసీగా 13 వేల మెజార్టీతో ప్రజలు గెలిపించారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా ప్రజాసేవ చేశాను తప్పా.. టీడీపీ నాయకుల్లాగా దౌర్జన్యాలు, అధికారులను దుర్భాషలాడడం, బెదిరించలేదని అన్నారు. రాజకీయ విమర్శలు చేసే ముందు ఆధారాలు ఉంటే మాట్లాడాలని అన్నారు. ఆధారాలు లేకుండా మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

చంద్రబాబుకు రాజకీయ సన్యాసం ఖాయం

● వైఎస్సార్ చేయూత సంబరాల్లో పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్



చేయూత సంబరాల్లో పాల్గొన్న మహిళలు

టెక్కలి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మహిళలు కొట్టే దెబ్బతో చంద్రబాబుకు రాజకీయ సన్యాసం తప్పదని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, ఎమ్మెల్సీ, టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. టెక్కలిలో వైఎస్సార్ చేయూత సంబరాలు బుధవారం జరిగాయి. తిలక్ మాట్లాడుతూ.. గత టీడీపీ పాలనలో మహిళల్ని దారుణంగా మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని గుర్తు చేశారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం.. ప్రభుత్వం అమలు చేసిన ప్రతీ సంక్షేమ పథకానికి మహిళల్ని యజమానులుగా చేశారని ఆయన అన్నారు. సుమారు 40 ఏళ్ల టీడీపీ పాలనలో కింజరాపు కుటుంబం జిల్లాను దోచుకున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం టీడీపీ ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు ఏనాడైనా ప్రజల సమస్యల కోసం నియోజకవర్గంలో పర్యటించారా అన్ని ప్రశ్నించారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మరోసారి గ్రామాల్లో పర్యటించి గాలి హామీలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. అక్క చెల్లెమ్మలకు ఆర్థికంగా భరోసా కల్పిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని తిలక్ కోరారు. దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ పాలనలో అక్కచెల్లెమ్మలకు ఆర్థిక చేయూతతో మనో ధైర్యాన్ని కల్పించిన గొప్ప నాయకుడు సీఎం జగన్ అని పేర్కొన్నారు. వైఎస్సార్ చేయూత పథకంతో గ్రామాల్లో ఎంతో మంది అక్క చెల్లెమ్మలు చిన్నపాటి వ్యాపారాలతో కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని వెల్లడించారు. టెక్కలి నియోజకవర్గంలో మూలపేట పోర్టుతో పాటు సుమారు రూ. 7 వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా నాలుగు విడతలుగా 23,331 మందికి సుమారు 169 కోట్ల 24 లక్షల రూపాయలు అందజేశారని వివరించారు. టీడీపీ హయాంలో ఏనాడైనా మహిళలకు ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక భరోసా కల్పించారా, పలు మార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అచ్చెన్నాయుడు నియోజకవర్గంలో ఒక్క శాశ్వతమైన మంచి పని చేశారా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఎన్నికలు రావడంతో గ్రామాల్లో హడావుడి చేస్తున్నారని ఇటువంటి నాయకుడికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. రానున్న ఎన్నికల్లో మరో సారి ఫ్యాన్ ప్రభంజనం సృష్టించాలని అభ్యర్థించారు. అనంతరం నాలుగో విడత వైఎస్సార్ చేయూత కింద మండలానికి మంజూరైన రూ.11,25,00,000 చెక్కును మహిళలకు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, సర్పంచ్ జి.సుజాత, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిశోర్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, పార్టీ మండల కన్వీనర్ బి.హరి, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, వైఎస్సార్ కాంతి పథం ఏసీ ఎస్.శ్రీరాములు, ఏపీ ఎం ఎం.నారాయణరావు, నాయకులు చింతాడ గణపతి, పి.హేమలత, కె.పార్వతి, పి.చంటి, బి. తులసీరావు, ఎన్.సాబతో, బి.ధనుంజయ్, గురివినాయుడు, జి.తేజా, వై.చక్రవర్తి, వి.శ్రీధర్‌రెడ్డి, ఆర్.కృష్ణారావు, బి.గోపాల్, బి.రామకృష్ణ, డి.కుశుడు, కూర్మారావు, రాకేష్, ధర్మారావు, జపాన్, మోహన్, చంద్రరావు, తిరుమలరెడ్డి, పోలయ్య, మురళీ, బి.రాజు, నగేష్, పట్టణ వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

అన్ని రూట్లపై అవగాహన ఉండాలి

టెక్కలి: ఎన్నికల విధులు నిర్వర్తించే రూట్ అధికారులు, సెక్టార్ అధికారులకు వారికి కేటాయించిన రూట్‌లపై పూర్తి స్థాయిలో అవగాహన చేసుకోవాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఆడిటోరియంలో నియోజకవర్గ స్థాయిలో రూట్ అధికారులు, సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

అధికంగా కేసులు రాజీ జరగాలి

టెక్కలి: ఈ నెల 16న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధికంగా కేసులు రాజీ జరిగేలా చూడాలని టెక్కలి ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. టెక్కలి కోర్టు సముదాయంలో న్యాయవాదులు, పోలీసులు, బ్యాంకు సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు.

ఓటే వజ్రాయుధం

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధం అని.. అర్హత కలిగిన ప్రతిఒక్కరూ తమఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ సురేష్ అన్నారు. నువ్వలరేవులో బుధవారం ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి ఒత్తిడికి ప్రభావితం కాకుండా నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు వాయిలపల్లి గిరిరాజ్, పవిత్ర, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌వోలు ఉన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పలాస: రైతులు భూసారానికి అనుగుణంగా తగిన ఎరువులతో పాటు పంటలకు తగిన సస్యరక్షణ చర్యలు విధిగా చేపట్టాలని కృషి విజ్ఞాన శాస్త్రవేత్త ఎస్.కిరణ్‌కుమార్ చెప్పారు. అమలకుడియా కుడియా గ్రామంలో రైతులకు అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. పలాస ఏడీఏ ఎల్.వి.మధు, రైతుశిక్షణ ఏడీఏ వెంకటరావు, పలాస ఏవో పోలారావు ఉన్నారు.

టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ ఏడో వార్డు చినబడం ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం బుధవారం జరిగింది. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్ష

కోటబొమ్మాళి: మండలంలోని 27 సచివాలయాల పరిధిలో అమలౌతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై టెక్కలి డీపీవో ఐ.వి.రమణ బుధవారం పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష చేపట్టారు. ప్రభుత్వ పథకాల మంజూరు, పారిశుధ్యం, తదితర అంశాలపై చర్చించారు. ఎంపీడీవో వై.పద్మజ, ఈవోపీఆర్‌డీ బి.రామారావు, ఈవో చింతాడ సన్యాసి, కార్యదర్శులు ఎస్ఎన్ చైతన్య, బి.నరేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలు ప్రారంభం



చిన్న లవునిపల్లిలో కమ్యూనిటీ షెల్టర్ వద్ద పేరాడ తిలక్ తదితరులు

నందిగాం: మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలను వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిపి బుధవారం ప్రారంభించారు. పెద్దలవునిపల్లిలో ఆర్‌బీకే, చిన్నలవునిపల్లిలో కమ్యూనిటీ షెలర్, కాపుతెంబూరులో సచివాలయం, బెజ్జుపల్లిలో ఆర్‌బీకేలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చేసుకుంటూ పాలన సాగిస్తున్నారని అన్నారు. నాయకులు యర్ర చక్రవర్తి, అట్టాడ శ్రీనివాసరావు, పూడి ఆశారాణి, బంగారు బాలరాజు, చన్ని జోగారావు, అంబోడి విష్ణు, పోలాకి మోహనరావు, కణితి నారాయణమూర్తి,క విటి వీరన్న, లవునిపల్లి ధనరాజ్, మడపాల తిరుపతిరావు, బోరుభద్ర సోమేశ్వరరావు, రేగల కూర్మారావు, బార్నాన బాలక్రిష్ణ, కంచరాన శ్రీధర్, పోలాకి చిరంజీవులు, కారగ్గి బాబూరావు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

సంతబొమ్మాళి: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత హెచ్ఎం కె.చైతన్య అన్నారు. టెన్త్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం బుధవారం ఉత్సాహంగా జరిగింది. పరీక్షకు హాజరుకానున్న 81 మందికి శుభాకాంక్షలు తెలియజేశారు. పరీక్షకు కావాల్సిన సామగ్రిని అందజేశారు.

గ్లాకోమా వ్యాధిపై అవగాహన

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి శ్రీనివాస్‌నగర్ సచివాలయంలో గ్లాకోమా (నీటికాసులు)వ్యాధిపై పలాస సీహెచ్‌సీ డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ అగ్గున మేఘన ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.